ప్రజాశక్తి

గురువారం 16 మే 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కాయ్ రాజా కాయ్

❁జోరుగా బెట్టింగ్‌లు ❁గెలుపోటములపై అంచనాలతో రంగంలోకి ❁ముందుగానే ఒప్పందాలు ❁మధ్యవర్తుల వద్ద ఉంచుతున్న డబ్బులు ❁చేతులు మారుతున్న కోట్ల రూపాయలు

ప్రజాశక్తి - గన్నవరం, మైలవరం

టిడిపి గెలుపుపై ఓ వ్యాపారి రూ.5 లక్షలు పందెం కాశాడు. ఓ హోటల్ నిర్వాహకుడు రూ.2 లక్షలు బెట్టింగ్ పెట్టాడు. వైసిపి గెలుపుపై ఓ ప్రైవేటు ఉద్యోగి లక్ష రూపాయలు పందెం కాశాడు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారోనని అంచనాతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో బెట్టింగ్‌లు జోరందుకున్నాయి. ఎంపి అభ్యర్థులు, ఎంఎల్ఎ అభ్యర్థులపైన విడివిడిగా పందేలు జరుగుతున్నాయి. అభ్యర్థుల గెలుపోటములపై ఎవరికి వారు అంచనాలు వేసుకుని బెట్టింగులకు దిగుతున్నారు. ఎన్నికల ఫలితాలకు 20 రోజుల వ్యవధి ఉండటంతో ఎన్నికలు ముగిసిన అనంతరం ఈ పందాలు ఊపందుకున్నాయి. బెట్టింగ్ బాబులు కాయ్ రాజా కాయ్ అంటూ పందెం రాయుళ్లను వెర్రెక్కిస్తున్నారు. మండలాల వారీగా ఆయా పార్టీల మెజారిటీలపై పందేలు వేస్తున్నారు. ఎవరికి ఎంత మెజారిటీ వస్తాయన్న అంశాన్ని మొదలుకుని కీలకంగా ఏ అభ్యర్థి గెలుస్తాడనే అంశం వరకు బెట్టింగ్‌లు నడుస్తున్నాయి. అభ్యర్థుల గెలుపోటములను విశ్లేషించేందుకు ఆయా పార్టీల వారీగా రాజకీయ నిపుణులు రంగంలోకి దిగారు. వీరు బూత్‌ల వారీగా పోలైన ఓట్ల వివరాలు, వాటిలో యువత ఎంత మంది, మహిళలు ఎంత మంది అన్న వివరాలు సేకరించి పార్టీలకు ఓట్లు ఎలా పడి ఉంటాయన్న అంచనాలకు వస్తున్నారు. ఆయా బూత్‌లలో పార్టీలకు ఉన్న పట్టును కూడా పరిగణనలోకి తీసుకుని గెలుపోటములను అంచనా వేస్తున్నారు. ఇలా బూత్లవారీగా లెక్కలు వేసుకుని ఓ అంచనాకు వచ్చిన తర్వాత బెట్టింగ్ కోసం సమాచారాన్ని పంపుతున్నారు. బెట్టింగ్ బాబుల్లో అధికశాతం ఈసారి ప్రధాన పార్టీల ద్వితీయశ్రేణి నాయకులే ఉండటం గమనార్హం.

గన్నవరం నియోజకవర్గం ఎన్నికల ఫలితంపై గన్నవరానికి చెందిన ఓ పెద్ద రైతు రూ.5 లక్షలు పందెం కాశాడు. ఇదే వ్యక్తి 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థి గెలుస్తాడని పందెం కట్టి రూ.10 లక్షల వరకు సంపాదించాడు. అదేజోరుతో ఈసారి లక్షల్లో పందెం కట్టేందుకు సిద్ధమయ్యాడు. గన్నవరంలో గెలుపోటములపై ఏస్థాయిలో బెట్టింగ్‌లు జరుగుతున్నాయో తెలిపేందుకు ఇవి ఉదాహరణలు. పోలింగ్‌కు ముందే రూ.50 లక్షలు వరకు పందేలు కాశారు. ఇప్పుడు మరో కోటి రూపాయల వరకు పందేలు కాసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో టిడిపి, వైసిపి ముఖ్య నేతలుగా ఉన్నవారు కూడా బెట్టింగ్ నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ప్రధానంగా రాజకీయాల చుట్టూ ఉన్న వ్యక్తులే పందేలు కాయటంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. కేవలం గన్నవరం పరిధిలోనే టిడిపి - జనసేన - బిజెపి కూటమి, వైసిపికి చెందిన సుమారు వంద మందికిపైగా ద్వితీయ శ్రేణి నాయకులు బెట్టింగ్‌లో ఉన్నారని చెబుతున్నారు. కొంతమంది కారులో డబ్బు పెట్టుకుని గ్రామాల వారీగా తిరిగి టిడిపి గెలుపుపై పందేలు కాస్తున్నారని తెలుస్తోంది. రూ.59 కోట్ల వరకు పందేలాల్లో పెట్టుబడి పెట్టారని అంటున్నారు. ఇందుకుగాను బెట్టింగ్ కాసేవారు పక్కాగా వ్యవహరిస్తున్నారు. బెట్టింగ్‌కు ముందుకు వచ్చిన వారు ముందుగా ఓ ఒప్పందం పత్రం రాసుకుంటున్నారు. ఇద్దరూ కలిసి ఓ నమ్మకమైన వ్యక్తి వద్ద బెట్టింగ్ మొత్తాన్ని ఉంచుతున్నారు. ఫలితం తేలిన తర్వాత ఆ వ్యక్తి ఒప్పందం ఆధారంగా నగదును ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా మధ్యవర్తులుగా

(మిగతా 2లో)

టీషర్ట్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

19న వైట్‌థాన్ వాక్

కంటి కేన్సర్‌పై అవగాహనకు ఎల్‌విపిఇఐ టీ షర్ట్‌ను ఆవిష్కరించిన గవర్నర్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ (ఎల్‌విపిఇఐ) ఆధ్వర్యంలో ఈనెల 19న విజయవాడ సమీపంలోని తాడిగడప కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ వద్ద నుండి జరిగే వైట్‌థాన్ వాక్ టీ షర్టును బుధవారం రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ ఆసుపత్రి వైద్యులు ఓక్యులర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అనసూయ కపూర్, యలమంచిలి కంటి కేన్సర్ సెంటర్ హెడ్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ ఈ వైట్‌థాన్ వాక్ ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వద్ద ప్రారంభించి 5 కిలో మీటర్లు, 3 కిలో మీటర్లు నడక కార్యక్రమం రెండు క్యాటగిరీలుగా నిర్వహిస్తామన్నారు. రెటినోబ్లాస్టోమా అనే కంటి కేన్సర్‌కు సంబంధించి అవగాహన కల్పించేందుకు గత రెండేళ్లుగా ప్రతి ఏడాది వైట్‌థాన్ పేరుతో పరుగు, నడక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి కేన్సర్‌కు అత్యంత ఖరీదుతో దీర్ఘకాలం చికిత్స నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ 'వైటాథాన్' నడక ద్వారా సేకరించిన విరాళాలు రెటినోబ్లాస్టోమా చికిత్స అవసరమైన, ఆర్థిత స్తోమతలేని పిల్లలకు ఉచితంగా చికిత్స నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఈవ్యాధిపై పరిశోధనలకు కూడా ఈ విరాళాలను ఉపయోగిస్తున్నామన్నారు. 'వైటాథాన్' ద్వారా సేకరించిన నిధులను ఎల్‌విపిఇఐలో రెటినోబ్లాస్టోమా కంటి కేన్సర్‌తో బాధ పడుతున్న 2 వేల మంది

(మిగతా 2లో)

నేటి నుంచి ఎపిఇఎపి సెట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ప్రస్తుత విద్యా సంవత్సరం ఇంజనీరింగ్ అండ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి గురువారం నుండి నిర్వహించే ఎపి ఇఎపి సెట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆన్లైన్‌లో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్ష ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు జరుగుతుంది. ఈనెల 16, 17 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కోర్సులకు, 18 నుండి 22వ తేదీ వరకు ఇంజనీరింగ్ విభాగంలో పరీక్షలు జరుగుతాయి. ఉమ్మడి కృష్ణాజిల్లా నుండి మొత్తం 20,500 మంది అగ్రికల్చర్ అండ్ వ్యవసాయ విభాగానికి పరీక్షలు రాయనున్నారు. 18 నుండి 21వ తేదీ వరకు ఇంజనీరింగు పరీక్ష జరుగుతుంది. ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజ్ ఇవ్వనున్నారు. పరీక్ష ఉదయం, మధ్యానం సెషన్లుగా జరుగుతుంది. ఈ పరీక్ష ఎన్‌టిఆర్‌జిల్లా విజయవాడ సమీపంలోని ఎస్‌ఆర్‌కె కళాశాల, డిజిటల్ ఆన్లైన్ సెంటర్లో, మైలవరం ఇంజనీరింగ్ కళాశాల, కష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుంది. ఆన్లైన్లో నిహవహించే పరీక్ష 180 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. పరీక్షా సమయం మూడు గంటలు. పరీక్ష ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో జరుగుతుంది.

కాల్వల నిర్వహణ పనులెప్పుడో?

❁ఇంకా సిద్ధంకాని ప్రతిపాదనలు ❁రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఈ ఖరీప్ సీజన్లో రుతుపవనాలు ముందుగానే వస్తాయి, అధిక వర్షాలు కురుస్తాయి అని వాతావరణశాఖ ముందస్తు సమాచారం ఇచ్చింది. అలాగే మరో నెల రోజుల్లో కృష్ణాజిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభంకానున్నాయి. డెల్టాకు సాగు నీటిని అందించే ప్రధాన కాల్వలు, ముంపు బారి నుండి రక్షించే డ్రైన్లన్నీ తూడు, గుర్రపుడెక్కతో పూడిపోయి ఉన్నాయి. ఇప్పటికి వ్యవసాయ పంటల సాగులో కీలకంగా ఉండే వీటి నిర్వహణ పనుల (ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ వర్క్సు)కు కనీస ప్రతిపాదనలు సిద్ధం కాలేదు. దీంతో ఈఏడాది నీటి కష్టాలు తప్పవనే చర్చ జరుగుతోంది.

కృష్ణా నది తూర్పు కరకట్ట వెంట వెళ్లే కాల్వ కింద లక్షా 36 వేల 413 ఎకరాలు, బందరు కాల్వ కింద లక్షా 52 వేల 118, బంటుమిల్లి కాల్వ కింద 64,123 ఎకరాలు, క్యాంప్ బెల్ కాల్వ కింద 51,602 ఎకరాలు, పోలరాజ్ కాల్వ కింద 45,486 ఎకరాలు, రైవస్ కాల్వ కింద 1,71,806 ఎకరాలు, ఏలూరు కాల్వ కింద లక్షా 15 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. మొత్తం 7 లక్షలా 36 వేల 531 ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. వ్యవసాయ ప్రధానమైన కృష్ణాజిల్లాలో కాల్వల నీటిపై ఆధారపడి పంటలన్నీ సాగవుతున్నాయి. అయితే ఈ కాల్వలకు ప్రతి ఏటా కనీస నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో రైతులకు సాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయి. కాల్వలు, డ్రైన్లలో పూడిక

(మిగతా 2లో)



తూటు కాడతో నిండిన కాల్వ

పోస్టల్ బ్యాలెట్లతో కలిపి ఎన్‌టిఆర్ జిల్లాలో పోలైన ఓట్లు, శాతాల వివరాలు

ఎన్‌టిఆర్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్లు

నియోజకవర్గం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోస్టల్ ఓట్లు	పోలైన మొత్తం ఓట్లు	శాతం	2019లో	2014లో
1.తిరువూరు (ఎస్‌సి)	2,07,190	1,81,669	2,710	1,84,379	88.99	86.07	86.60
2.విజయవాడ పశ్చిమ	2,55,963	1,70,104	1,795	1,71,899	67.16	66.17	64.01
3.విజయవాడ సెంట్రల్	2,77,724	2,02,635	2,866	2,05,501	73.99	65.73	65.20
4.విజయవాడ తూర్పు	2,70,624	1,93,026	3,150	1,96,176	72.49	67.50	65.87
5.మైలవరం	2,81,732	2,40,487	2,536	2,43,023	86.26	89.60	85.29
6.నందిగామ (ఎస్‌సి)	2,05,480	1,79,915	2,206	1,82,121	88.63	88.01	84.96
7.జగ్గయ్యపేట	2,05,364	1,84,575	2,311	1,86,886	91.00	89.53	89.00
జిల్లా మొత్తం	17,04,077	13,52,411	17,574	13,69,985	80.39	78.94	77.28

19న వైట్‌థాన్ వాక్

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలకుపైగా చికిత్స అందించేందుకు ఉపయోగించామని తెలిపారు. ఈ కేన్సర్ మూడేళ్లలోపు పిల్లలను ఎక్కువగా ప్రభావితం చేస్తుందన్నారు. దీనిని సకాలంలో గుర్తించకుండా జాప్యం జరిగి సరైన చికిత్స అందకపోవటం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. రెటినోబ్లాస్టోమాను ముందుగానే గుర్తించి చికిత్స చేస్తే పిల్లల జీవితాన్ని, దష్టిని కాపాడవచ్చని తెలిపారు.

కాయ్ రాజా కాయ్...

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నవారికి భారీగానే గిట్టుబాటవుతోంది. పందెం మొత్తంలో 5 నుంచి 10 శాతం కమీషన్ రూపేణా మధ్యవర్తులకు అందజేస్తున్నారు. ఇప్పటికే సుమారు రూ.2 కోట్ల మేర బెట్టింగ్‌లు జరుగుతున్నట్టు అంచనా. ఫలితాలు వెలువడే జూన్ 4 నాటికి ఈ బెట్టింగ్‌ల మొత్తం విలువ రూ.50 కోట్లకు చేరే అవకాశం ఉందని సమాచారం. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వస్తుందనే దానిపైనా పందేలు కాస్తున్నారు.

మైలవరం నియోజకవర్గంలో అధికార వైసిపి మరోసారి అధికారంలోకి రాదని టిడిపి వారు రూ.1.50 లక్షల వరకు పందెం కడుతున్నారు. అలాగే టిడిపి అభ్యర్థి వసంత కష్ణ ప్రసాద్ గెలుస్తాడని, 10 వేల వరకూ మెజారిటీ వస్తుందని జోరుగా పందాలు సాగుతున్నాయి. వైసిపికి రాష్ట్రవ్యాప్తంగా 80 సీట్లు రావని, అలాగే జనసేనకు 9 సీట్లు వస్తాయని, ఉమ్మడి కష్ణాజిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసిపికంటే టిడిపికి ఒక సీటు ఎక్కువగా వస్తుందని పందేలు కాస్తున్నారు. అలాగే గుడివాడలో వైసిపి అభ్యర్థి కొడాలి నాని, గన్నవరంలో వైసిపి అభ్యర్థి వంశీ ఓడిపోతారని, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుస్తారని, 30 వేల వరకూ మెజారిటీ వస్తుందని బెట్టింగ్ కాస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో వైసిపి కంటే టిడిపికి ఒక సీటు ఎక్కువగా వస్తుందని ఇలా రకరకాల బెట్టింగ్‌లు జోరందుకున్నాయి. మైలవరం, జి.కొండూరు, పుల్లూరు, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో ఈ పందేలు జోరుగా సాగుతున్నాయి. కొంతమంది మధ్యవర్తులు వందకు 5 శాతం కమీషన్ ప్రాతిపదికన పందేలు కుదురుస్తున్నారు. కొంతమంది స్టాంపు పేపర్లపై రాసుకొని మధ్యవర్తుల వద్ద డబ్బులు ఉంచుతున్నారు. మైలవరం నియోజకవర్గం వ్యాప్తంగా బెట్టింగ్‌ల రూపంలో కొట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి.

కాల్వల నిర్వహణ పనులెప్పుడో?

(మొదటి పేజీ తరువాయి)

తీయడంలేదు. నీటి ప్రవాహానికి అడ్డుపడుతున్న మట్టిని తొలగించడంలేదు. అలాగే వాటిని కమ్మేసిన గుర్రపుడెక్క, తూడు, నాచులను తొలగించడంలేదు. నీటి ప్రవాహాన్ని రెగ్యులేట్ చేసే షట్టర్లకు మరమ్మతులు చేయడంలేదు. ఈపనులకు వేసవి కాలమే అనుకూలంగా ఉంటుంది. వీటికి ఏటా రూ.20 కోట్ల నుండి రూ.30 కోట్ల వరకు నిధులు విడుదల చేయాల్సి ఉంది. అయితే ఇందుకు ప్రతిపాదనలే సిద్ధం చేయకపోవడంతో ఈ ఏడాది నిధుల విడుదలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సాగు సమస్యలు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు.

గత ఏడాదీ అంతే...

మరో 20 రోజుల్లో వేసవి ముగుస్తున్నా ఇప్పటికి పనులకు కనీస ప్రతిపాదనలకు నోచుకోలేదు. గత ఖరీఫ్ సీజన్ మొదట్లో జూలై నెలాఖరులో వెదపద్ధతిలో సాగు చేసిన వరి, వరి నారుమళ్లు... డిసెంబర్ ఐదారు తేదీల్లో వచ్చిన మిచాంగ్ తుపానుకు లక్షల ఎకరాల్లో ముంపునకు గురయ్యాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆగస్టు, సెప్టెంబర్లో వర్షాభావ పరిస్థితులకు కాల్వల ద్వారా విడుదల చేసిన నీళ్లు శివారు ప్రాంతాలకు అందక వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. కాల్వలు, డ్రైన్ల నిర్వహణపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోనే అప్పట్లో రైతులు నష్టపోయారని విమర్శలు వెల్లువెత్తాయి.

విక్రయానికి వరి, మినుము విత్తనాలు

సీనియర్ శాస్త్రవేత్త గిరిజారాణి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఖరీఫ్‌కు అవసరమైన వరి, మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త ఎం.గిరిజారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం వ్యవసాయ క్షేత్రంలో రూపొందించిన ఫౌండేషన్ సీడ్ ఎంసిఎం 100 రకం కిలో రూ.40కి, ఎంసిఎం 103 రకం కిలో రూ.45కి, ఎంసిఎం 125 రకం కిలో రూ.45కి విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. లాం ఫాంలో రూపొందిన ఎల్‌బిజి 884 రకం మినుము విత్తనాలను కిలో రూ.140కి విక్రయిస్తునట్లు తెలిపారు. విత్తనాలు అవసరమైన రైతులు పెడన రోడ్డులోని పంట కాల్వ వద్ద ఉన్న మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా క్షేత్రంలో కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు 9490195904 ఫోన్ నంబర్లో సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

IN THE COURT OF THE CHAIRMAN M.A.C.T. I-ADDITIONAL DISTRICT JUDGE: AT NALGONDA
O.P.NO. 136 OF 2019

Between:
Badavath Laxmi. ..Petitioner.
AND
N.Madhavi & others. ..Respondents.

To:
N.Madhavi W/o Hanumaiah Chowdary, R/o H.No.56-10-40, Plot No-10, P & T Colony-3, Patamata, Vijayawada (Owner of the JAZZ car bearing No.A.P.16-DF-6993)

Take notice that the petitioner has filed the above O.P. Under Section 166 Read with Section 140 of the M.V.Act.1988 for grant of compensation against you and another. The said case is posted to 19-06-2024 for your appearance.

Hence you are hereby directed to appear in person or through Advocate before the court on 19-06-2024 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

Nalgonda,
Dt.15-05-2024

//BY ORDER OF THE COURT//
MODDU SRINIVSAS REDDY,
Advocate, Nalgonda.

IN THE COURT OF THE CHAIRMAN M.A.C.T. I-ADDITIONAL DISTRICT JUDGE: AT NALGONDA
O.P.NO. 135 OF 2019

Between:
Badavath Saida. ..Petitioner.
AND
N.Madhavi & others. ..Respondents.

To:
Cheekatimalla Raghavaiah S/o Jan, Occ: Driver of Jaaz Car bearing No.AP-16-DF-6993, R/o Opp: Anjaneya Swamy Temple, Currency Nagar, Vijayawada Town, Krishna District.

Take notice that the petitioner has filed the above O.P. Under Section 166 Read with Section 140 of the M.V.Act.1988 for grant of compensation against you and another. The said case is posted to 19-06-2024 for your appearance.

Hence you are hereby directed to appear in person or through Advocate before the court on 19-06-2024 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

Nalgonda,
Dt.15-05-2024

//BY ORDER OF THE COURT//
MODDU SRINIVSAS REDDY,
Advocate, Nalgonda.

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో

E.A. 238/2023 in E.P. /2024

OS No. 229/2016

బిట్వీన్ :
1) గోరెంట్ల సుబ్బారావు (డైడ్)
2) గోరెంట్ల మంగమ్మ మరియు ఇరువురు ....పిటీషనర్లు

మరియు

ముక్కపాటి ఉదయలక్ష్మి, భర్త: ఈశ్వరచంద్ర విద్యాసాగర్, హిందువు, వయస్సు 68 సం॥లు, గృహిణి, డోర్ నెం. 11-257, విశ్వనాథం బజార్, ఉయ్యూరు, ఉయ్యూరు మండలం .... రెస్పాండెంటు

పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పై రెస్పాండెంటుకు నోటీసును పేపరు ప్రకటన ద్వారా సర్వు చేయుటకు పిటీషన్‌ను ది. 27-6-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్ పై రెస్పాండెంటు పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

కె.వి.రామకృష్ణారెడ్డి,
గుడివాడ **అడ్వకేట్, గుడివాడ.**
ది.15-5-2024 సెల్ : **9490881180**

ఎన్నికల ప్రకటన

ది బి.యస్.ఎన్.ఎల్ ఎంప్లాయీస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్, రిజిస్టర్ నెం. ఎ.ఎమ్.సి / కె.ఎన్.ఎ / డి.సి.ఒ / 99 / 3, విజయవాడ. యెక్క పాలక మండలి నుండి జూన్-2024 న పదవీ విరమణ కావించు రెండు డైరెక్టర్ల స్థానములకు (అనగా 5 మరియు 6 నియోజక వర్గములు) తిరిగి ఇద్దరు డైరెక్టర్ల స్థానములకు ఎన్నికలు నిర్వహించుటకు ఎన్నికల ప్రకటన జారీ చేయడమైనది.

ఎన్నికలు నిర్వహించు నియోజక వర్గములు: 2 (5 మరియు 6 నియోజక వర్గములు)

ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ : 25-05-2024 ఉ,, గం.10.00 ల నుండి మ,, గం.2.00 ల వరకు.
నామినేషన్ల పరిశీలన : 26-05-2024 ఉ,, గం. 10.00 ల నుండి.
నామినేషన్ల ఉపసంహరణ : 27-05-2024 మ,, గం.3.00 ల వరకు.
పోటీ వున్నచో ఎన్నికల నిర్వహణ : 02-06-2024 ఉ,, గం.10.00 ల నుండి మ,, గం.2.00 ల వరకు.
ఓట్ల లెక్కింపు : 02-06-2024 మ,, గం.03.00 ల నుండి.
ఎన్నికల ఫలితముల ప్రకటన : 02-06-2024 న ఓట్ల లెక్కింపు పూర్తి అయిన వెంటనే.
ఆఫీసు బేరర్ల ఎన్నిక : పోటీ వున్నచో : 03-06-2024 న ఉ,, గం.10.00 ల నుండి.
ఆఫీసు బేరర్ల ఎన్నిక : పోటీ లేనిచో : 28-05-2024 న ఉ,, గం.10.00 ల నుండి.

మిగిలిన వివరములు సంఘ కార్యాలయము నుండి పొందవచ్చును

విజయవాడ
తేది.15-05-2024

సం/- ఐ.రవికుమార్
ప్రధాన ఎన్నికల అధికారి
ది బి.యస్.ఎన్.ఎల్ ఎంప్లాయీస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ విజయవాడ..

మహారాజశ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 251/2021 ఇన్
ఓ.యస్. నెం. 19/2021

బిట్వీన్:
ముక్కాల నాగిరెడ్డి **-పిటీషనర్/వాది**

మరియు

రాజమహేంద్రవరపు హేమలత మరియు ఇతరులు **-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు**

టూ:
3వ రెస్పాండెంట్:

శ్రీమతి గరికపాటి వాసంతి, భర్త: ఫణి అనే ఫణికుమార్, తండ్రి: (లేటు) వీర రాఘవేంద్ర వరప్రసాద్ అనే వరప్రసాద్, డోరు నెం. 11-31, ఎ.కొండూరు రోడ్డు, ద్వారకనగర్, విస్సన్నపేట గ్రామం (పోస్టు), విస్సన్నపేట మండలం, ప్రస్తుతం ఎన్.టి.ఆర్. జిల్లా.

పై నెంబరు పిటీషన్ ఐ.ఎ. నెం. 251/2021 లో పై కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసు పంపినన్నూ పుచ్చుకొనక ఎవేడ్ చేస్తున్నారు. పై నెంబరు పిటీషన్‌లో మీరు హాజరగు నిమిత్తం **ది. 04-07-2024వ తేదీకి శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం 10.30 ని॥ల** లగాయితూ మీరు స్వయంగా గానీ, మీ తరపు వకీల్ గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి పై పిటీషన్‌లో మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు పై పిటీషన్ కోర్టు వారిచే తీర్మానించబడును.

బోగోలు చంద్రశేఖరరావు
నూజివీడు అడ్వకేట్, నూజివీడు
ది.10-5-2024 సెల్: 9182238726

మహారాజశ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 19/2021

బిట్వీన్:
ముక్కాల నాగిరెడ్డి **-వాది**

మరియు

రాజమహేంద్రవరపు హేమలత మరియు ఇతరులు **-ప్రతివాదులు**

టూ:
3వ ప్రతివాది:

శ్రీమతి గరికపాటి వాసంతి, భర్త: ఫణి అనే ఫణికుమార్, తండ్రి: (లేటు) వీర రాఘవేంద్ర వరప్రసాద్ అనే వరప్రసాద్, డోరు నెం. 11-31, ఎ.కొండూరు రోడ్డు, ద్వారకనగర్, విస్సన్నపేట గ్రామం (పోస్టు), విస్సన్నపేట మండలం, ప్రస్తుతం ఎన్.టి.ఆర్. జిల్లా.

పై నెంబరు దావాలో పై కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినన్నూ పుచ్చుకొనక ఎవేడ్ చేస్తున్నారు. పై నెంబరు దావాలో మీరు హాజరగు నిమిత్తం **ది. 04-07-2024వ తేదీకి శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం 10.30 ని॥ల** లగాయితూ మీరు స్వయంగా గానీ, మీ తరపు వకీల్ గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు పై దావా కోర్టు వారిచే తీర్మానించబడును.

బోగోలు చంద్రశేఖరరావు
నూజివీడు అడ్వకేట్, నూజివీడు
ది.10-5-2024 సెల్: 9182238726

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో

OS No. 9/2024

బిట్వీన్ :
దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, తండ్రి : సోమిరెడ్డి, పామర్రు గ్రామం ....వాది

మరియు

తలసిల గంగాధర రామ్మోహన్ తండ్రి : శివప్రసాద్, హిందువు, వయస్సు 35 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 27-68, జమ్మిచెట్టు వీధి, పామర్రు గ్రామం .... ప్రతివాది

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పై ప్రతివాదికి దావా సమన్లు పేపరు ప్రకటన ద్వారా సర్వు చేయుటకు పై నెంబరు దావాను ది. 8-7-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన పై ప్రతివాది స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గాని ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు దావా పై ప్రతివాది పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

కె.వి.రామకృష్ణారెడ్డి,
గుడివాడ **అడ్వకేట్, గుడివాడ.**
ది.15-5-2024 సెల్ : **9490881180**

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో

OS No. 10/2024

బిట్వీన్ :
బొమ్మరెడ్డి శివశంకర్‌రెడ్డి తండ్రి : సుబ్బారెడ్డి, పామర్రు గ్రామం ....వాది

మరియు

తలసిల గంగాధర రామ్మోహన్ తండ్రి : శివప్రసాద్, హిందువు, వయస్సు 35 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 27-68, జమ్మిచెట్టు వీధి, పామర్రు గ్రామం .... ప్రతివాది

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పై ప్రతివాదికి దావా సమన్లు పేపరు ప్రకటన ద్వారా సర్వు చేయుటకు పై నెంబరు దావాను ది. 8-7-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన పై ప్రతివాది స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గాని ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు దావా పై ప్రతివాది పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

కె.వి.రామకృష్ణారెడ్డి,
గుడివాడ **అడ్వకేట్, గుడివాడ.**
ది.15-5-2024 సెల్ : **9490881180**

స్ట్రాంగ్ రూంల వద్ద మూడంచెల బందోబస్తు : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లా వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం ఓటింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్‌లను కౌంటింగ్ కేంద్రమైన మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయం నందు భద్రపర చడం జరిగిందని జిల్లా ఎస్పీ అద్నాన్ నయాం అస్మీ తెలిపారు. స్ట్రాంగ్ రూముల చుట్టుపక్కల మూడంచెల భారీ బందోబస్తు ఏర్పాటు చేసి వాటికి భద్రత కల్పించడం జరిగిందన్నారు. అంతేకాక నిరంతరం సీసీ కెమెరాల పరిరక్షణతో పాటు కష్ణా విశ్వవిద్యాలయ చుట్టుపక్కల ఒక కిలోమీటర్ పరిధిలో సెక్షన్ 144 అమలులో ఉంటుం దన్నారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించేలా పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఈ నిబంధనలు జూన్ 4వ తేదీ కౌంటింగ్ పూర్తయ్యేంతవరకు అమల్లో ఉంటుందన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం నియమ నిబంధనలు అమలులో ఉంటాయన్నారు. ఈ నిబంధనల ప్రకారం 4 లేదా అంతకన్నా ఎక్కువమంది గుమిగూడ కుండా ఉండేలా 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. బహిరంగ సభలు మరియు ఇతర ఎటువంటి ఎన్నికల ప్రచారానికైనా ముందస్తు అనుమతి తప్పనిసరి అన్నారు. బహిరంగ ప్రదేశాలలో, ప్రజాజీవనానికి ఇబ్బంది కలిగేలా బాణసంచాలు కాల్చడం, అధిక శబ్దాలతో సౌండ్ బాక్స్‌లను వినియోగించడం వంటిది చేయరాదన్నారు. ఈ నియమ నిబంధనలు ఏ ఒక్కరు పాటించకపోయినా చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని కనుక ప్రతి ఒక్కరు పోలీసు వారికి సహకరించాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీ

సిబిఎస్ఇ ఫలితాల్లో నలంద విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కంకిపాడు : స్థానిక నలంద విద్యానికేతన్, వసంతా క్యాంపస్ విద్యార్థులు సిబియస్ఇ పదవ తరగతి ఫలితాల్లో విజయఢంకా మోగించినట్లు ప్రిన్సిపాల్ పి. నాగలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన సమావేశంలో నాగలక్ష్మి మాట్లా డుతూ 2023-24 విద్యా సంవత్సరంలో సిబియస్ఇ వారు నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో 500 మార్కులకుగానూ తమ పాఠశాల విద్యార్థిని టి. గీతాశ్రీ 477, మయ్. గౌతమ్ రెడ్డి 476, టి. దేవిశ్రీమహిమ 453, సి.హెచ్. జాషువా 446, డి. సాయిశతి 444లు సాధించా రన్నారు. అలాగే 21 మంది విద్యార్థులు 400 కు పైగా మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని ఆనం దాన్ని వ్యక్తం చేసారు. అంతే కాకుండా వంద శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. వివిధ సబ్జెక్టుల్లో ఉత్తమ మార్కులు సాధించిన అనేక మంది విద్యార్థులందరిని, వారి తల్లిదండ్రులను పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులకు, అధ్యాపక బృందాన్ని కరెస్పాండెంట్ విజయబాబు అభినం దించారు. సెల్ఫ్ లెర్నింగ్ విద్యా విధానం ద్వారానే తమ విద్యార్థులు మంచి విజయాన్ని సాదించి గ్రామీణ ప్రాంతవిద్యార్థులందరికి ఆదర్శంగా నిలిచారని సిఎసి యల్. సుధా హర్షం వ్యక్తం చేశారు.

దాడులకు పాల్పడడం తగదు : జనసేన

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన మండల పార్టీ అధ్యక్షులు శేషబాబు, ఆ పార్టీ నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమలో ఫ్యాక్షన్ విష సంస్కృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెరలేపిందని జనసేన పార్టీ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు గుడివాడ శేషబాబు ఆయన కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థలో గెలుపు వాటములు సహజమని, అపజయం తప్పదని సంకేతాలతో వైకాపా నాయకులు దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. జనసేన పార్టీ నాయకులు సానుభూతిపరులపై దాడులకు పాల్పడడంతో పాటు భయభ్రాంతులకు గురి చేయడం తగదు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సార్వత్రిక ఎన్నికల రోజున అవనిగడ్డ పంచాయతీ శివారు బందలాయి చెరువు గ్రామంలోని 1504వ నంబర్ పోలింగ్ బూత్ లో జనసేన పార్టీ పోలింగ్ ఏజెంట్ల పై దాడులకు పాల్పడి బెదిరింపులకు గురిచే యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రెండు లక్షలకు పైగా ఓటర్లకు ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే కు ప్రజల పట్ల ఎలా వ్యవ హరించాలో తెలియదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా విష సంస్కతిని విడనాడి ప్రజాక్షేత్రంలో జీవించాలని హితువు పలికారు. అదే విధంగా బందలాయి చెరువు గ్రామంలో జనసేన పార్టీ నాయకులపై కానీ జనసైనికులపై కానీ సానుభూతి పరులపై కానీ వారి ఆస్తులకు గాని ఏదైనా నష్టం జరిగితే దానికి సింహాద్రి రమేష్ బాబు పూర్తి బాధ్యత వహించాలని శేషబాబు తెలిపారు. భయాన్ని వీడి స్వేచ్ఛ వాతావరణం లోకి అడుగు పెట్టేందుకు ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మిలి మారిబాబు, గుడివాక రామాంజనేయులు, రంగశెట్టి ప్రభాకర్, సింహాద్రి ,మోక్ష నందం, సనక గోపాలరావు, గరికపాటి సుబ్రహ్మణ్యం, ఎర్రంశెట్టి సుబ్బారావు, కోసూరి అవినాష్, పాలెపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భారీగా పోలింగ్

- అవనిగడ్డ నియోజకవర్గంలో 86 శాతం నమోదు

ఓట్లు వేసేందుకు బారులుతీరిన ప్రజలు (ఫైల్)

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 13వ తేదీన నిర్వహించిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్లో అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వాటర్లు పోటెత్తారు. ప్రతి మండలంలో 80 శాతానికి పైగా ఓట్లు పోలవడంతో మొత్తం నియోజకవర్గంలో 86 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. మండలాల వారీగా అవనిగడ్డ మండలంలో 31 వేల 80 6 ఓట్లు ఉండగా అందులో పురుషులు 15వేల 478 గాను 13వేల 243 ఓట్లు పోలుకాక మహిళలు 16326 వాట్లకు గాను 13740 ఓట్లు పోలయ్యాయి. ఇతరులు రెండు ఓట్లు ఉండగా ఒక ఓటు పోల్ అయింది. మొత్తం 26984 ఓట్లు పోలుకాక 84.84 శాతం ఓట్లు పోలై నట్లు తెలిపారు. అదేవిధంగా చల్లపల్లి మండలం 42,832 ఓట్లు ఉండగా అందులో పురుషులు 20వేల 797 వాట్లకు గాను 17570 ఓట్లు పోల య్యాయి. మహిళలు 22 02 3 ఓట్లకు గాను 18075 ఓట్లు పోలయ్యాయి. ఇతరులు 12 ఓట్ల గాను 7 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 35652 ఓట్లు పూలు కాగా మండల మొత్తం 83.24 శాతం పోలింగ్ నమోదయింది. ఘంటసాల మండలంలో మొత్తం 33,399 ఓట్లకు గాను పురుషులు 16286 ఉండగా మహిళలు 17111 ఇతరులు రెండు ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషులు 14234 ఓట్లు పోలుకాక మహిళలు 14651 మంది ఓట్లు వేశారు. మొత్తం 28885 ఓట్లు పోలయ్యాయి. దీనితో 86.48 శాతం పోలింగ్ నమోదయింది. కోడూరు మండలానికి సంబంధించి 36వేల 272 ఓట్లు ఉండగా పురుషులు 18072 ఓట్లు ఉండగా మహిళలు 18 1999 కోట్లు ఇతరులు ఒక ఓటు ఉంది ఇందులో పురుషులు 15,594 మంది ఓట్లు వేయగా మహిళలు 158 55 మంది ఓట్లు వేశారు. మొత్తం 31,449 ఓట్లు పోలుకాగా 86.70 శాతం పోలింగ్ నమోదయింది. మోపిదేవి మండలానికి సంబంధించి 28,790 ఓట్లు ఉండగా అందులో పురుషులు 14,208 మహిళలు 14,587 ఉన్నారు ఇందులో పురుషులు 12,675 ఓట్లు పోలికగా మహిళలు 128 76 మంది ఓట్లు వేశారు. మొత్తం 25 551 ఓట్లు పూలు కాగా 88.75 వాతం పోలింగ్ నమోదయింది. కాగా నాగాయలంక మండలానికి సంబంధించి మొత్తం 39,232 ఒట్లకు గాను పురుషులు 1972, మహిళలు 19499 ఇతరులు ఒక ఓటు ఉంది. అందులో పురుషులు 17536 మంది ఓట్లు వేయగా, మహిళలు 16931 మంది ఓట్లు వేశారు. మొత్తం 34 467 మంది ఓట్లు వేయగా 87.85 శాతం పోలింగ్ నమోదయింది. ఆరు మండలాల మీద రెండు లక్షల 12 వేల 331 మంది ఓట్లకు గాను పురుషులు 10,4568 ఉండగా మహిళలు 107745 మంది ఉండగా ఇతరులు 18 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషులు 91,115 మంది ఓట్లు వేయక, మహిళలు 91867 మంది ఓట్లు వేశారు. ఇతరులు 18 మందికి గాను ఎనిమిది మంది ఓట్లు వేయగా ఒక లక్ష 82 వేల 988 మంది పోలింగ్లో పాల్గొనగా 86.18 శాతం పోలింగ్ నమోదయింది. ఈ మొత్తం గతం కన్నా ఎక్కువ శాతం ఓట్లు పోలవడంతో ఇది ఎవరికి మేలు చేయనుందో ఇంకో 20 రోజులు వరకు ఆగవలసి ఉంది.

వేర్వేరు చోట్ల రైలు ఢీకొని ఇరువురు మృతి

ప్రజాశక్తి - గుడివాడ : రైలు ప్రమాదంలో వేర్వేరు చోట్ల గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు గుడివాడ రైల్వే ఎస్.ఐ బి.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుపల్లి - వెంట్రప్రగడ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని సుమారు 45 నుండి 50 సంవత్సరాలు ఉన్న వ్యక్తి గుర్తు తెలియని రైలు ఢీకొని మరణించినట్లు తెలిపారు. మతుడు తెలుపు రంగు షర్టు, తెలుపు రంగు, బనియను, దరించినట్లు తెలిపారు. రామవరపాడు నిడమానూరు రైల్వే స్టేషన్ల మధ్య కేఎం నెంబర్ 09/08 పోస్టుల మధ్యలో గుర్తుతెలియని రైల్ ఢీకొని మరణించినట్లు తెలిపారు. మతుడు సిమెంట్ రంగు షర్టు, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, ఎరుపు రంగు డ్రాయరు ధరించి ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

దగ్ధమైన కోళ్లపారం

విద్యుదాఘాతంతో కోళ్లఫారం దగ్ధం

ప్రజాశక్తి-ఘంటసాల : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో కోళ్లఫారం దగ్ధమైన సంఘటన ఘంటసాల మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. స్థానికులు అందించిన వివరాలు మేరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన తుమ్మల రజనికి చెందిన కోళ్లఫారంలో మంగళవారం రాత్రి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు మోటార్లు, ఇతరుల సాయంతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేస్తూ మొవ్వ ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న మొవ్వ ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ అగ్నిప్రమాదంలో కోళ్లఫారం కాలిపోవడంతో రూ. 3లక్షల ఆస్తినష్టం జరిగిందని తెలిపారు. కోళ్లఫారంలో కోళ్ళ లేకపోవడంతో భారీ నష్టం, ప్రమాదం తప్పింది. ఈ విషయం పైబాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు

ఘనంగా భగీరథ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ బిసి సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీరాంపురం బిసి సంఘ కార్యాలయంలో మహర్షి భగీరథ జయంతి కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంఘ నాయకులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రావులకొల్లు మల్లేశ్వరరావు మాట్లాడుతూ పూర్వం మహర్షి భగీరథుడు సగర సామాజిక వర్గానికి మూలపురుషుడు, కఠోర తపస్సు చేత దివి నుంచి భువికి గంగా జలాన్ని తీసుకొని వచ్చి లోకానికి అందించినట్లు చరిత్ర చెపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ అధ్యక్షులు అగస్తి ఆదివిష్ణు, గౌరవ సలహాదారులు యార్లగడ్డ గోవర్ధన్‌రావు, రావులకొల్లు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు నున్న గణేష్‌బాబు, నాయకులు గుల్లపల్లి శ్రీనివాస్‌రావు, నాగరాజు, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

శుద్ధి చేసిన నీటిని విడుదల చేయాలి

ఎస్ఇకి సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు వినతి



ఎస్ఇకి వినతిపత్రం అందజేస్తున్న సత్యబాబు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరానికి మంచినీటిని సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్‌లోని 11 ఎంజిడి ప్లాంట్ నుంచి దుర్వాసన, పశుపు పచ్చ రంగులో గమిషన్ వాసన వచ్చే వాటర్ సప్లై అవుతూ నగరంలోని ఆయా ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు పాలవుతున్నారని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు పేర్కొన్నారు. 11ఎంజిడి ప్లాంట్‌లో శుద్ధి చేసిన వాటర్‌ను సప్లై చేయాలని కోరుతూ నగరపాలక సంస్థ ఎస్.ఇ రామమోహన్‌కు బుధవారం సత్యబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యంబాబు మాట్లాడుతూ హెడ్ వాటర్ వర్క్స్ నుంచి వన్‌టౌన్‌లోని గొల్లపాలెం గట్టు, బ్రైలర్‌పేట, ఫ్రైజర్‌పేట, మిల్క్ ప్రాజెక్టు తదితర ప్రాంతాల్లోకి సరఫరా అవుతున్న నీరు సరిగా శుద్ధి చేయకుండా విడుదల చేస్తున్నందున దుర్వాసన, పశుపురంగు, గమిషన్ వాసన వస్తున్నందున నీటిని తాగలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వేసవి కాలంలో కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి నిల్వ క్రమంగా తగ్గిపోతున్నదని, దీని వల్ల నాచు, మట్టితో కూడిన నీరు హెడ్ వాటర్ వర్క్స్‌కు వస్తుందని, అటువంటి వాటర్‌ను సరిగా శుద్ధి చేయకుండా సంబంధిత విఎంసి అధికారులు విడుల చేస్తున్నారని అన్నారు. దీని వల్ల 11 ఎంజిడి ప్లాంట్ పరిధిలోని ఆయా ప్రాంతాల ప్రజలు ఈ నీటిని తాగలేక, పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ ఎన్నికల విధుల్లో నిమగ్నమయిన విఎంసి అధికారులు కృష్ణానది నుంచి వచ్చే నాచు, మట్టితో కూడిన వాటర్‌ను హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ప్రమాణాలకనుగుణంగా శుద్ధి చేయడం లేదని అన్నారు. పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం ఉండటం లేదని అన్నారు. కనీసంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ కానీ, శుద్ధి చేసిన వాటర్‌ను సప్లై చేయాలనే కార్యాచరణ కానీ అధికారుల వద్ద లేదని అన్నారు. ఇప్పటికయినా ప్రజల ఇబ్బందులను గుర్తించి, తక్షణమే హెడ్ వాటర్ వర్క్స్ వద్ద మురుగునీటిని నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా శుద్ధి చేసిన నీటిని విడుదల చేసి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సత్యబాబు కోరారు. దీనిపై ఎస్‌సి రామమోహన్‌రావు స్పందిస్తూ...తక్షణమే హెడ్ వాటర్ వర్క్స్ ప్లాంట్‌ను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నదిలో నుంచి వచ్చే మురుగునీటిని ప్రమాణాలకనుగుణంగా శుద్ధి చేసి ప్రజలకు అందించడానికి కృషి చేస్తామని ఎస్ఇ హామీనిచ్చినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి రాజు, జి నాగరాజు, కె లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ స్వామి రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో హెచ్ఐవి బాధిత పిల్లలకు మే మాసానికి పౌష్టికాహారాన్ని బుధవారం ట్రస్ట్ కార్యాలయంలో అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ట్రస్టు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరు వేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని బాలలకు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రేయస్సు సిబ్బంది రామకృష్ణ, విజయ్ కుమారి, లక్ష్మి, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

19న జీ తెలుగు వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఈనెల 19వ తేదీన జీ తెలుగు వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించనున్నటుల ఛానల్ రీజనల్ ప్రతినిధి కె. ఈశ్వర్ తెలిపారు.నగరంలోని జీ తెలుగు ఛానల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. తెలుగు ప్రేక్షకులకు విజ్ఞానంతో పాటు వినోద కార్యక్రమాలను అందిస్తున్న జీ తెలుగు సంస్థ విజయవంతంగా 19 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు.19వ తేదీ సాయంత్రం 6 గంటలకే జరిగే ప్రత్యేక కార్యక్రమం ఛానల్‌లో ప్రసారమవుతుందని ఈకార్యక్రమానికి సినీ ప్రముఖులు, పలువురు అతిథులు హాజరుకానున్నారని తెలిపారు.

22, 23 తేదీల్లో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 22, 23 తేదీల్లో విశాఖపట్నంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్య కార్యదర్శి బివిఏ కృష్ణమూర్తి తెలియజేశారు. విశాఖపట్నం ఆంధ్ర విశ్వ కళాపరిషత్ జూబ్లీ ఆడిటోరియంలో ఈ అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ జాతీయ స్థాయి వేడుకలను "ప్రణాళికలో భాగం అవ్వండి" అనే నినాదంతో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ వేడుకల్లో జీవ వైవిధ్యానికి సంబంధించి ప్రముఖ వ్యక్తులు పాల్గొని జీవ వైవిధ్యం ఆవశ్యకత దాని పరిరక్షణకు మానవాళి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు వంటి అంశాలపై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. అంతేగాక అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర బయో డైవర్సిటీ బోర్డు ఆధ్వర్యంలో జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు, బయో డైవర్సిటీ కన్సర్వేషన్ అవార్డులను అందించడం జరుగుతుందని ఏపి బయోడైవర్సిటీ బోర్డు సభ్య కార్యదర్శి కృష్ణ మూర్తి తెలియజేశారు.ఇందుకు సంబంధించి ఈనెల 21వ తేదీన ఉదయం 9గం.ల నుండి విశాఖపట్నం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల పారులో 9-10 తరగతుల విద్యార్థిణీ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

18న పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన గుంటూరు జిల్లా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ మెన్ అండ్ ఉమెన్ మాస్టర్స్ ఎక్విప్డ్ విచ్ ప్రెస్ సెలక్షన్ పోటీలు మంగళగిరి పట్టణంలోని మాస్టర్ జిమ్ సెంటర్లో జరుగుతాయని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కే విజయభాస్కరరావు, షేక్ సందాని బుధవారం ఒక ప్రకటన తెలిపారు. పాల్గొని క్రీడాకారులు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు. పోటీలలో సెలెక్ట్ అయిన టీం ఈనెల 29వ తేదీ నుంచి 31 వరకు మంగళగిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొంటారని తెలిపారు.

ఈసి అండతోనే విధ్వంసకాండ : విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో జరగవలసిన సార్వత్రిక ఎన్నికలు.. హింసాత్మకంగా మారడానికి చంద్రబాబు స్వార్థ రాజకీయాలే కారణమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, వైఎస్ఆర్‌సిపి నగర అధ్యక్షులు మల్లాది విష్ణు ఆరోపించారు. తెలుగుదేశం ఫిర్యాదులకు తలొగ్గి పోలీస్ ఉన్నతాధికారులను ఎన్నికల సంఘం బదిలీ చేసిన జిల్లాల్లోనే ఎక్కువగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. మాచర్ల, తిరుపతి, నరసరావుపేట, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. అక్కడ పనిచేస్తున్న అధికారులను హఠాత్తుగా బదిలీ చేయించడంతోనే ఇటువంటి దారుణ, భయానక సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. తెలుగుదేశం, బీజేపీ ఫిర్యాదులు చేయడమే ఆలస్యం.. డీజీపీ, నిఘా విభాగం ఇంఛార్జి సహా సమస్యాత్మక జిల్లాలలో పోలీస్ అధికారులను ఈసీ ఇష్టానుసారంగా బదిలీ చేసిందన్నారు. మొత్తంగా రాష్ట్రంలో 29 మంది అధికారులను బదిలీ చేశారని.. అందులో 25 మంది పోలీస్ అధికారులే ఉండటంతో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందన్నారు. క్షేత్రస్థాయిలో పూర్తిపట్టున్న అధికారులను మార్చడంతో.. పచ్చ మూకలు విధ్వంసం సృష్టించాయన్నారు. ఫలితంగా ఆయా ప్రాంతాలలో మహిళలు, వద్దులు, చిన్నారులు బిక్కుబిక్కుమంటూ గడపవలసిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి వెనుక ముమ్మాటికీ చంద్రబాబు, పురంధేశ్వరి సహా కూటమి నేతల హస్తం ఉందని ఆరోపించారు.

ఈఏపిసెట్ పరీక్షకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-తిరువూరు: ఈఏపీసెట్‌కు తిరువూరు శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళా శాలలో పరీక్షా కేంద్రాన్ని కేటాయించినట్లు ప్రిన్సిపాల్ రంగ నాగేంద్రబాబు తెలిపారు. గురువారం నుంచి ఈ నెల 23 వరకు రాష్ట్ర ఈఏపీసెట్ కన్వీనర్ ఆధ్వర్యంలో ప్రతిరోజు రెండు షిఫ్ట్ లు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ పరీక్ష ఆన్లైన్లో నిర్వహించను న్నట్లు తెలిపారు. ప్రతి షిఫ్ట్‌లో 200 మంది చొప్పున ఈ పరీక్షలకు విద్యార్థులు తమ కళాశాల పరీక్షా కేంద్రానికి కేటాయించారని నాగేంద్రబాబు వెల్లడించారు. హాల్ టికెట్లో చూపించిన నిబంధనల మేరకు విద్యార్థులు హాజరుకావాలని ఆయన సూచించారు.

చినరాములుకు నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 22వ వార్డు మిట్టగూడెంకు చెందిన ప్రసాదపు చిన రాములు అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ సోదరులు శ్రీరాం ధనుంజయ్ చిన్నబాబు వారి నివాసానికి వెళ్లి రాములు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కూటమి విజయం ఖాయం : బుద్దా

ప్రజాశక్తి-వన్‌టౌన్

మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మల్టీస్టార్ మహా కూటమి ఏపీలో సూపర్ డూపర్ హిట్ అయ్యిందని, ఏపీలో కూటమి 130 సీట్లు పైగా కూటమి సీట్లు సాధించబోతోందని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ధీమా వ్యక్తం చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో బుద్దా మాట్లాడుతూ 2019లో జగన్‌ను గెలిపించేందుకు బారులు తీరిన ప్రజలు ఐదేళ్ల ఇబ్బందులు పడ్డారని, అందుకే ఈ ఎన్నికలలో జగన్‌ను ఓడించాలని ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి లక్షల సంఖ్యలో తరలి వచ్చారని అన్నారు. 2019లో 79 శాతం పోలైతే నేడు 81 శాతం పోలింగ్ జరిగిందని అన్నారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అమరావతి వేదికగా ఆయన ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమన్నారు. చంద్రబాబు వంటి నాయకుడిని అన్యాయంగా జైల్లో పెట్టారనే కక్షతో ప్రజలు జగన్‌ను ఓడించాలని ఓట్లు వేశారని చెప్పారు. భేషరతుగా మద్దతు పలికి బీజేపీ వ్యతిరేక ఓటు చీలనివ్వకుండా పాత్ర పోషించిన పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరి 40 వేల ఓట్లతో గెలుస్తున్నారని బుద్దా వెంకన్న చెప్పారు. జూన్ 4న వెలువడే ఫలితాలు చూశాక మరింత ఆశ్చర్యపోతారని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కొట్టేటి హనుమంతరావు, పత్తి నాగేశ్వరరావు, శివాజీ ముదిరాజ్, బొడ్డపల్లి శ్రీనివాసరావు, పేరం సత్యనారాయణ, అమరా గోపాలకృష్ణ, బూదాల నందకుమార్, పితాని పద్మ, వల్లభనేని ప్రసన్నలక్ష్మి, యర్రంశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తమాపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆస్తమాపై అవగాహన అవసరమని, తొలి దశలో గుర్తించి తగిన విధంగా చికిత్స తీసుకుంటే ఎటువంటి దుష్ఫలితాలు ఉండవని ప్రముఖపల్మనాలజిస్టు డాక్టర్ ఎస్. సూర్య ప్రకాష్ అన్నారు. నేషనల్ ఆస్తమా అండ్ ఎలర్జీ అవేర్‌నెస్ మంత్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని మెడికల్ శాఖ కార్యాలయంలో ఆస్తమాపై అవగాహనా కార్యక్రమం బుధవారం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ సూర్యప్రకాశ్ మాట్లాడుతూ ఆస్తమాను త్వరగా గుర్తించి చికిత్స తీసుకోకపోవడం వలన దీర్ఘకాలిక వ్యాధిగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ఆస్తమా చికిత్సలో ఇన్హేలేషన్ థెరపీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అయితే ఈథెరపీపై అనేక విధాలుగా అపోహలు ఉన్నాయని వాటిని పట్టించుకోకుండా చికిత్స చేయించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఈవ్యాధి సంబంధించి అవగాహనే అత్యంత అవసరమని అన్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు పల్మనాలజి అసోసియేషన్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొని అవగాహన కల్పించారు.

పోలింగ్‌పై సమీక్ష

ప్రజాశక్తి-కంచికచర్ల: సార్వత్రిక ఎన్నికల సమరంలో పోలింగ్ రోజు చివర వరకూ తమకు మద్దతు తెలిపిన కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని, వారికెల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నందిగామ వైసిపి అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన సోమవారం జరిగిన పోలింగ్ తీరుపై ఏజెంట్లు, బూత్ కన్వీనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తనకు నిలిచిన కార్యకర్తల తీరును అభినందించారు. వైసిపికి క్షేత్ర స్థాయిలో కార్యకర్తలే అండగా ఉన్నారన్నారు. కార్యకర్తల సేవలను గుర్తించి రాబోయే రోజుల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత, ఉపసర్పంచ్ వేమా సురేష్‌బాబు, సొసైటి అధ్యక్షుడు కాలవ పెదబాబా, ఎఎంసి వైస్ ఛైర్మన్ మాడుగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
గురువారం 16 మే 2024

గన్నవరంలో గెలుపెవరిదో..?

- గతంలో కంటే పెరిగిన పోలింగ్ శాతం

ఓట్లు వేసేందుకు బారులుతీరిన ప్రజలు (ఫైల్)

ప్రజాశక్తి-గన్నవరం : టిడిపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ గెలుపుపై గట్టి ధీమాతో ఉన్నారు. కనిష్టంగా ఐదువేలకు తగ్గకుండా మెజార్టీ వస్తుందని ఇరు పార్టీల నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. విజయవాడ రూరల్, బాపులపాడు మండలాల్లో అధికృత మెజారిటీ వస్తుందని, ఉంగుటూరు, గన్నవరం మండలాల్లో బ్యాలెన్స్ అవుతుందని టీడీపీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. రైతులు, మహిళలు, వృద్ధులు, అన్ని వర్గాల ఓటర్లు సైకిల్‌ను ఆదరించారని చెప్పుకుంటున్నారు. 10కి వేల మెజార్టీ దాటుతుందని ప్రచారం చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే గెలుపు ఖాయమని, మరోసారి ఓటర్లు తమనే ఆదరించారని వైసీపీ నాయకులు కూడా చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కనపడలేదని చెబుతున్నారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో తమకు మెజారిటీ వస్తుందని, విజయవాడ రూరల్ మండలంలో టిడిపికి కొంత మెజార్టీ వచ్చినా గన్నవరంలో బ్యాలెన్స్ అవుతుందని, మిగిలిన మండలాల్లో మెజార్టీ తక్కువగా ఉన్నా గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ముఖ్య నేతలు కూడికలు, తీసివేతల్లో నిమగ్నమయ్యారు. నియోజక వర్గంలో 84.88 శాతం పోలింగ్ 2,30,567 ఓట్లు పోలయ్యాయి. 2019 ఎన్నికల్లో 82.95 శాతం పోలింగ్ జరగ్గా, ఈసారి రెండు శాతం పెరిగింది. ఈ ఎన్నికల్లో అన్నివర్గాల ఓటర్లు ఉదయం ఆరు గంటలకే పోలింగ్ కేంద్రాలకు వెల్లువలా తరలివచ్చారు. పురుషులకు ధీటుగా మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గన్నవరం, కొండపావులూరు, పొట్టిపాడు, ఇందుపల్లి, ప్రసాదంపాడు, నిడమానూరు మరి కొన్ని కేంద్రాల్లో రాత్రి పొద్దుపోయినప్పటికీ ఓటు వేశారు. తొలిసారిగా ఓటు హక్కు పొందిన యువత ఉత్సాహంగా పోలింగ్ లో పాల్గొన్నారు. నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు ఉన్నారు. వైసీపీ అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయని ఆశిస్తున్నారు. మూడోసారి తన విజయం ఖాయమని భావిస్తున్నారు. రెండుసార్లు టిడిపి నుంచి ఎన్నికై, తొలిసారిగా వైసీపీ నుంచి పోటీలోకి దిగిన వంశీ... తన గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ మంది మహిళలు తనకు ఓట్లు వేశారని అంటున్నారు. మరోవైపు తెలుగుదేశం అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఈసారి తన గెలుపు ఖాయమని గట్టిగా చెబుతున్నారు. యువత మార్పు కోరుకుని తనకు ఓటు వేశారని స్పష్టం చేస్తున్నారు. విజయవాడ రూరల్ మండలం నుంచి సైకిల్ మెజార్టీ మొదలవుతుందని పేర్కొంటున్నారు. పెరిగిన పోలింగ్ శాతం టిడిపి కూటమికి అనుకూలిస్తుందని అంటున్నారు. అయితే ఈ రెండు పార్టీలు డబ్బుతో రాజకీయాలను డబ్బుమయం చేశారని ప్రజలు విమర్శిస్తున్నారు.



ఆందోళన చేస్తున్న స్థానికులు

సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కాలనీ మధ్యలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నంలోని 23వ డివిజన్ టిడిపి మాజీ కార్పొరేటర్ చింత చిన్ని ఆధ్వర్యంలో చిన్న ఉల్లింగిపాలెం, ఎస్‌సి కాలనీ, పెద్ద ఉల్లింగిపాలెం ప్రజలు టవర్ నిర్మాణం వద్ద బుధవారం ఆందోళన నిర్వహించారు. ప్రమాదకరమైన టవర్‌ను వేలాది మంది నివసించే కాలని మధ్య ఏర్పాటు చేయడం ఏమిటంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య సెల్ఫోన్ టవర్ ఏర్పాటు నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ సదరు సెల్ నెట్వర్క్ వాళ్లు అర్ధరాత్రి సమయాల్లో టవర్ నిర్మాణం చేస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు. రాత్రి సమయాల్లోనే నిర్మాణ పనులు చేపట్టడం వెనుక ఆంతర్యం ఏమిటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా పోర్ట్ కు సమబడించింది ఇక్కడ కడుతున్నము అని మభ్య పెడుతున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేడియేషన్ తో ప్రమాదాలకు కారణమయ్యే టవర్ నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయలని లేకుంటే టవర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని వార్డు ప్రజలు హెచ్చరించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకు వేళతమన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో శివన్నారాయణ, డివిజన్ లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉయ్యూరు మండలంలో 82.25 శాతం పోలింగ్

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు పట్టణం, మండల పరిధిలో 82.25 శాతం పోలింగ్ నమోదైంది. పట్టణంలో 33,060 మంది ఓటర్లలో 15,92 మంది పురుషులు 17,133 మంది మహిళలు ఉన్నారు. వీరిలో 13,144 పురుషులు, 14,048 మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల పరిధిలో ఆకునూరులో 1,190 పురుషులకు 1049మంది, 1349 మహిళలకు 1215 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. పెదఓగిరాలలో 1,486 పురుషులకు 1,304 మంది, 3,155 మహిళలకు 2,775 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. చినఓ గిరాలలో 1,295 పురుషులకు 1,181 మంది, 1,458 మహిళలకు 1,303 మంది, గండిగుంటలో 2,657 పురుషులకు 2,195 మంది, 2,962 మహిళలకు 2,368మంది, కడవకొల్లులో 649 పురుషులకు 589 మంది, 653 మహిళలకు 583 మంది ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. వీరవల్లిమొఖాసాలో 377 పురుషులకు 338 మం ది, 425 మహిళలకు 378 మంది, కాటూరులో 2,794 పురుషులకు 2, 488 మంది, 2,993 మహిళలకు 2,613 మంది, కలవపాములలో 1,426 పురుషులకు1, 273 మంది, 1.462 మహిళలకు 1.263 మంది. ముదునూరులో 1.518 పురుషులకు 1. 380 మంది. 1,628 మహిళలకు 1,401 మంది, బోళ్లపాడులో 637 పురుషులకు 598 మంది, 722 మహిళలకు 630 మంది, సాయిపురంలో 339 పురుషులకు 324 మంది, 354 మహిళల కు 327 మంది, జబర్లపూడిలో 46 పురుషులకు 41 మంది, 52 మహిళలకు 46 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు.

ఉమాదేవికి నివాళులు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆత్కూరి సీతారామరాజు సతీమణి ఉమాదేవి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మతి చెందారు. శ్రీకాకుళంలోని సీతయ్య స్వగహంలో బుధవారం పెద్దకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీ కష్ణ, జేసీఎస్ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కుంపటి శరత్ బాబు, శ్రీకాకుళం నేత సనాక శ్రీనివాస్ ఉమాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ఆత్కూరి సీతారామరాజును నేతలు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



ఉమాదేవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

మామిడికాయలకు గిరాకీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మార్కెట్లో మామిడికాయలకు విపరీతమైన గిరాకీ ఉంటుంది. రేటు కూడా అదే స్థాయిలో పలుకుతోంది. రసాలు డజను మూడు వందల నుంచి 400 పలుకుతున్నాయి. బంగినపల్లి అదే రేటు ఉంటుంది. ఈ రేటు దెబ్బకు సాధారణ జనం పరేషాన్ చెందుతున్నారు. నాసిరకం కాయలు డజను రెండు వందల రూపాయలు అమ్ముతున్నారు. వీటిని కొనుగోలు చేసేందుకు సాధారణ జనం ఆసక్తి చూపుతున్నారు. మేలు రకం మామిడికాయల రేటు ఎక్కువగా ఉంటుందని చెప్తున్నారు. మండలంలోని గొల్లనపల్లి, చిక్కవరం గోపవరపు గూడెం, వీరపనేని గూడెం, మాదలవారిగూడెం, చనుపల్లివారిగూడెం తదితర గ్రామాల్లో మామిడి తోటలు ఉన్నాయి. ఈ తోటల నుంచి కాయలు కొనుగోలు చేసి కావు వేసిన తర్వాత పండు కాయలను గన్నవరం మార్కెట్లో విక్రయిస్తున్నారు. నేరుగా రైతులు వద్ద కాస్త రేటు అందుబాటులో ఉన్న, వ్యాపారుల వద్ద మాత్రం పెరిగిపోతుంది. ఇది మామిడికాయల సీజన్ కావడంతో జనం రేటు ఎక్కువగా ఉన్న కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు బాగానే లాభాలు గడిస్తున్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాదెళ్ల విజయ్ కుమార్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకా రంతో 110 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పెరుమాళ్ , పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వైబిసి ప్రసాద్ కార్యదర్శి చలసాని శ్రీధర్, లయన్స్ క్లబ్ సభ్యులు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

నేడు గుడ్లవల్లేరు మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 16వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ సమావేశపు హాల్లో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగేశ్వరరావు తెలిపారు. ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన జరుగు ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

పద్మవ్యూహంలో పిఎన్ బస్‌స్టేషన్

- బస్‌స్టేషన్‌తో పాటు ప్రధాన రహదారిపై నిత్యం ట్రాఫిక్ జామ్
- రహదారిపైనే ఆర్‌టిసి సర్వీసుల పార్కింగ్
- ఆర్‌టిసి రాబడిని కొల్లగొడుతున్న ప్రైవేటు ట్రావెల్స్

ప్రజాశక్తి-విజయవాడ: ఆర్‌టిసి యాజమాన్యం ఒక తప్పుకు మరొక తప్పు చేస్తోంది. దీని వల్ల స్థానిక పిఎస్ బస్‌స్టేషన్ ఎదురు ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోతూ నిత్యం ట్రాఫిక్ స్తంభించి, ప్రయాణికులు, పాదచారులు, వాహన దారులు, తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇటువంటి పరిస్థితి గత ఏడాదిన్నరకు పైగా కొనసాగుతున్నా ఆర్టీసి అధికారులకు, ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసు అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదని ప్రయాణికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ప్రయివేటు ట్రావెల్స్, కార్లు, ఇతర ప్రయివేటు వాహనాలు వందల సంఖ్యలో ఆర్టీసి బస్‌స్టేషన్ ఎదురు ప్రధాన రహదారిపై పార్కింగ్ చేస్తూ పెద్ద ఎత్తున ఫ్యాసింజర్స్‌ను ఎక్కించుకొని హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు తరలిస్తూ ఆర్టీసి రాబడికి భారీ మొత్తంలోనే గండికొడ్తున్న విషయం అందరికీ తెలిసిందే. దీనిని నిలువరించాలని ఆర్టీసి అధికారులు ఐదారు సిటీ సర్వీసులను తీసుకొచ్చి బస్‌స్టేషన్ ఆర్చ్‌కి ఎదురుగా ప్రధాన రహదారిపై కృష్ణలంక ఫీడర్ రోడ్డు వైపున రాత్రి 7 గంటల నుంచి తెల్లవారు జాము వరకు పార్కింగ్ చేస్తున్నారు. దీని వల్ల ప్రయివేటు ట్రావెల్స్ ద్వారా ప్రయాణికుల అక్రమ రవాణాను అడ్డు కట్ట వేయడం ఏమో కానీ...ప్రధాన రహదారిపై ప్రతి నిమిషం ట్రాఫిక్ స్తంభించిపోతోంది. విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్ నుంచి రాష్ట్రంలోని ఆయా జిల్లాలకే గాక, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాలకు రోజుకు మూడు వేల ట్రిప్‌లు ఆర్టీసి సర్వీసులు నడుస్తుంటాయి. వీటితో పాటు మరో మూడున్నర వేల సిటీ సర్వీసులను నడుపుతుంటారు. హైదరాబాద్ నుంచి కలకత్తా...హైదరాబాద్ నుంచి బెంగుళూరు, చెన్నై, కర్ణాటక, ఇతర సుదరు ప్రాంతాలకు పిఎన్ బస్‌స్టేషన్ ఎదురుగా...కృష్ణలంక జాతీయ రహదారిపై నుంచి వేలాది వాహనాలను నడుపుతుంటారు. రాత్రి 7 గంటల నుంచి 1 గంట మధ్యలో పెద్ద పెద్ద లోళ్లు ఈ రహదారిపై నుంచే వెళ్తుంటాయి. ఈ నేపథ్యంలో భారీ ఎత్తున వాహనాలు ఈ రహదారి గుండా రాకపోకలు జరుపుతుండటం, మరొక పక్కన రహదారిపైనే వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో విఫరీతమైన ట్రాఫిక్ జామ్ అవుతూ గంటల తరబడి వాహనాలు రహదారిపై ఆగిపోతుంటాయి. రాత్రి 7 గంటల నుంచి 12-1 గంట వరకు ఇదే పరిస్థితి తయారయింది. విఫరీతంగా పెరిగిన రద్దీతో కృష్ణలంక పోలిస్టేషన్ సమీప కూడలి పాయింట్ దగ్గర నుంచి పిఎన్ బస్‌స్టేషన్ సమీప రైల్వే అండర్ బ్రిడ్జీ వరకు వందలాది వాహనాలు (ఆర్టీసి బస్సులు, ప్రయివేటు ట్రావెల్స్, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు) ప్రధాన రహదారిపై స్తంభించిపోతూ, ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయి, గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిఎన్ బస్‌స్టేషన్ ఎదురు ప్రధాన రహదారిపై ఒక వైపున ఆర్టీసి బస్సుల పార్కింగ్, వీటి వెనుకా...ముందు ప్రయివేటు ట్రావెల్స్, కార్లు, ఆటోలు తదితర ప్రయివేటు వాహనాలను కూడా ఇక్కడే నిలుపుదల చేసి, ఫ్యాసింజర్స్‌ను ఎక్కించుకొని ఆయా ప్రాంతాలకు తరలిస్తుంటారు. రోడ్డు ట్రాన్స్ పోర్టు, ఆర్టీసి నిబంధనల ప్రకారం... బస్‌స్టేషన్ చుట్టూ (ప్రిమ్సెస్) రెండు కిలోమీటర్ల పరిధిలో ఏ ఒక్క ప్రయిటు వాహనాన్ని పార్కింగ్ చేసి, ఫ్యాసింజర్స్‌ను ఎక్కించుకోరాదు. అయితే ఆందోళనకరమైన, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... ఆర్టీసి బస్‌స్టేషన్ ఎదురు ప్రధాన రహదారితో పాటు పోలీసు కంట్రోల్ రూమ్, గంగోత్రి హోటల్ తదితర ప్రాంతాల్లో వందల సంఖ్యలో ప్రయివేటు ట్రావెల్స్, కార్లను రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకు కూడా రోడ్డు మార్జిన్‌లో పార్కింగ్ చేస్తూ వేలాది మంది ఫ్యాసింజర్స్‌ను నిత్యం హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు తరలిస్తూ లక్షల్లో ఆర్టీసి రాబడికి గండికొడ్తున్నారు. భారీ మొత్తంలో ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యం సొమ్ము చేసుకుంటున్నారు. ఈ పరిస్థితి ఏళ్ల తరబడి నడుస్తున్నా...అటు ఆర్టీసి అధికారుల్లో, ఇటు ట్రాఫిక్ పోలీలు, ఆర్టీఒ అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోవడంలో ఆంతర్యం ఏమిటనే చర్చ ఈ ప్రాంతంలో జోరుగా సాగుతుంది. ఆర్టీసి అధికారులతో పాటు ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీఓ అధికారులు, సివిల్ పోలీసులు ప్రయివేటు ట్రావెల్స్‌ను, కార్లు, ఇతర ప్రయివేటు వాహనాలను ఆర్టీసి బస్‌స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసి ఫ్యాసింజర్స్‌ను తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ దీని వెనుకాల విజయవాడ కేంద్రంగా ప్రయివేటు ట్రావెల్స్ పెద్ద మాఫీయా, దందా నడుస్తుందని... ఇది బహిరంగ రహస్యమని అటు ఆర్టీసి అధికారుల్లో...ఇటు ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యంలో అందరికీ తెలిసిన విషయమే. నెలకు కోట్లల్లోనే ఆర్టీసి రాబడికి గండికొట్టే విధంగా ప్రయివేటు ట్రావెల్స్ మాఫీయా యధేచ్ఛగా నడుస్తుంది. రాజకీయంగా, ఆర్థికంగా, వ్యాపార పరంగా పట్టున్న అనేక సంస్థలకు చెందిన ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యం భారీ మొత్తంలోనే ఆయా శాఖల అధికారులను అన్ని విధాలుగా లోబరుచుకొని, ఏ విధమైన కేసులు, అధికారుల వత్తిడులు లేకుండా చేసుకునే పరిస్థితి ఇక్కడ సర్వసాధారణం. మరొక వైపున ప్రధాన రహదారితో పాటు ఆర్టీసి బస్‌స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ చేయడానికి అవసరమైన ట్రాఫిక్, సివిల్ పోలీసులు కనుచూపు మేరలో ఉండరు. దీనికి ముఖ్య కారణం ట్రాఫిక్ పోలీసులు నామ్‌కే వాస్తేగా ఉన్నారు. పెరిగిన ట్రాఫిక్ నేపథ్యంలో 40 మందికి పైగా పని చేయాల్సిన ట్రాఫిక్ సిబ్బంది సగం మంది కూడా లేకపోవడం గమనార్హం. సివిల్ పోలీసులు కూడా అందుబాటులో ఉండరనే విమర్శ ఉంది. అరకొరగా ఉన్న వారు కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. నెలలో ఒకటి, రెండు రోజులు బస్‌స్టేషన్ చుట్టూతా హడావుడి చేసే ట్రాఫిక్ పోలీసులు...మిగిలిన రోజుల్లో పట్టించుకునే పరిస్థితి లేదు. అదేమంటే ...తగినంత మంది సిబ్బంది లేరని, ఉన్న వారితో పెరిగిన ఈ ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడం తమ వల్ల కాదనే నిస్సహాయ స్థితిని వారు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికయినా ప్రయివేటు ట్రావెల్స్, కార్లు తాకిడిని నిలువరించి, ఆర్టీసి సర్వీసులు రహదారిపై పార్కింగ్ చేయకుండా...బస్‌స్టేషన్‌లోనే పార్కింగ్ చేసేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని సగటు ప్రయాణికులు కోరుతున్నారు.

వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో తాడేపల్లి పట్టణంలోని అమరావతి ఐకాన్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నుంచి వేసవి శిక్షణా తరగతులు ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ వరకు లెక్కలు, డ్యాన్స్ విభాగాల్లో శిక్షణ ఉంటుందని చెప్పారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు లెక్కలు, 11 నంచి 12.30 గంటల వరకు డ్యాన్స్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. డాక్టర్ ఎస్.లెనిన్‌బాబు, ప్రఖ్యాత డ్యాన్స్ మాస్టర్ చందు శిక్షణ ఇస్తారని తెలిపారు. 5, 6, 7 తరగులు జూనియర్స్, 8, 9, 10 తరగతులు సీనియర్స్‌గా శిక్షణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చిన వాటిలో శిక్షణ పొందవచ్చని తెలిపారు. ఒక్కో విభాగానికి రూ.500 ఫీజు చెల్లించాలని తెలిపారు. అపార్టుమెంట్ వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వేసవిలో బాలబాలికలు సెల్‌ఫోన్ బానిసలు కాకుండా ఇటువంటి శిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు. బాలబాలికల్లోని ప్రతిభా పాఠవాలను వెలికితీయడానికి కూడా ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. ఎంటిఎంసి బాలోత్సవం ఆధ్వర్యంలో ఇప్పటికే ఉచిత ట్యూషన్ పాయింట్లతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 42 విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభా పాఠవాలను ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, నిర్వాహకులు కల్యాణి, జి.రమ్య, సంధ్యారాణి, ఐజాక్ నూటన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిన్నమనేని మురళీకృష్ణ

స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి : సిపి

పోలీసు అధికారులతో చర్చిస్తున్న నగర పోలీసు కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం పోల్డు ఈ.వి.ఎం.బాక్స్ లను బద్రపరుచుటకు ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిదిలోని నిమ్రా, నోవా కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను నగర పోలీసు కమిషనర్ పిహెచ్‌డి రామకృష్ణ బుధవారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర బలగాలు, ఆర్మడ్ రిజర్వు బలగాలు, సివిల్ పోలీస్ బలగాలతో మూడంచెల విధానంతో నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ, వాటిని 24 గంటలూ పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా పారదర్శక, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించేదుకు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకష్ణ సదరు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బందిని ఆకస్మికంగా తనిఖీ చేసి, బందోబస్తు సిబ్బందిని సి.పి అప్రమత్తం చేశారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద , కౌంటింగ్ ఏరియాలను, మెయిన్ గేటు నుండి స్ట్రాంగ్ రూమ్ ల వరకు తిరిగే రూట్ మొబైల్స్ గురించి, పెట్రోలింగ్, గార్డ్స్ లు, అక్కడి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి సదరు ఏరియాలోని లోటుపాట్లను గుర్తించి, పోలీసు అధికారులతో చర్చించి బందోబస్తు సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించారు.అదే విధంగా ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతముగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలనీ అధికారులను నగరపోలీసు కమిషనర్ ఆదేశించారు. మొదటి అంచేలో సెంట్రల్ పారా మిలిటరీ బలగాలు, రెండో అంచేలో స్టేట్ స్పెషల్ ఫోర్సు, మూడు అంచేలో సివిల్ ఫోర్సు తో భద్రతను కల్పించినట్లు సి.పి వివరించారు. స్ట్రాంగ్ రూమ్ లు అన్ని పారా మిలిటరీ బలగాలు పర్యవేక్షణలో ఉన్నాయి. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద అసిస్టెంట్ కమీషనర్ లు 24 గంటలు అక్కడే ఉండి భద్రత ఏర్పాటులను నిరంతరం పర్యవేషించటం జరుగుతుంది భద్రత చర్య ల లో భాగంగా స్ట్రాంగ్ రూమ్‌లలో ఆధునిక అనలాగ్ తో కూడిన సిసి కెమెరాలను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధి లో సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం ఈ నెల 1 నుంచి వచ్చే నెల 30 తేదీ వరకు 144(2) యు/ఎస్ క్రింద ఈ నెల 5వ తేదీ నుంచి వచ్చే నెల 23 తేది వరకు నిషేధాజ్ఞలు ఉన్నాయి. నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.... స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేంద్ర బలగాలు, ఆర్మడ్ రిజర్వు బలగాలు , సివిల్ పోలీస్ బలగాతో మూడంచెల భద్రతతో నలువైపులా పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ ,వాటిని 24 గంటలూ ఒక అధికారి పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకునే అవకాశం లేకుండా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా పోలీస్ పికెట్లు మరియు మొబైల్ పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతముగా విధులు నిర్వహించేందుకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ప్రజలు, రాజకీయ పార్టీలకు ఏమైనా ఇబ్బందులు ఎదురైన యెడల పోలీస్ వారికి తక్షణం సమాచారం అందించాలని, నిరంతర ంజిల్లా పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు కె.శ్రీనివాసరావు, అధిరాజ్ సింగ్ రాణా, ఏ.బి.టి.ఎస్ ఉదయరాణి, కె.చక్రవర్తి, టి.హరికృష్ణ పాల్గొన్నారు.

నేటి నుంచి టిబి నివారణ టీకా పంపిణీ

• డిఎంహెచ్ఓ డాక్టర్.జి.గీతాబాయి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో 2025 నాటికి టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గురువారం నుండి జిల్లాలో టీబి నివారణకు టీకా పంపిణీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.జి.గీతాబాయి తెలిపారు. టీకా పంపిణీపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బుధవారం కార్యాలయం నుండి జియో మీట్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, వైద్యారోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతా బాయి మాట్లాడుతూ ఈ టీబి టీకా నియంత్రణ పంపిణీ కార్యక్రమం 18 సంవత్సరముల వయసు పైబడిన వారందరికీ ఇస్తామన్నారు. గతంలో పుట్టిన వెంటనే బిడ్డకు ఇచ్చే బీసీజీ టీకా వలన వారికి 18 సంవత్సరాల వయసు వచ్చేంతవరకు వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటారని, ఆ తదుపరి వ్యాధి నిరోధక శక్తిని బూస్టప్ చేయుటకు ఈ టీకాని ప్రవేశ పెట్టామన్నారు. ఇది ముఖ్యంగా 18 సంవత్సరాలపైబడి గత 5 సంవత్సరముల క్రితం టీబికి సంబంధించిన మందులు వాడిన వారికి, టీబి వ్యాధిగ్రస్తులతో నివాసం ఉన్నవారికి ,60 సంవత్సరములు పైబడిన వారికి ,షుగర్ వ్యాధిగ్రస్తులకు, పొగతాగే వారికి బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువ ఉన్నవారికి ముఖ్యంగా ఈ టీకాలు ఇస్తామన్నారు. అదేవిధంగా బాలింతలకు, పాలిచ్చు తల్లులకు ,ప్రస్తుతం టీబి మందులు వాడుతున్న వారికి, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు ఈ టీకాను ఇవ్వరన్నారు. కావున ఈ టీకాలు నేటి నుండి మూడు నెలల పాటు ప్రతి గురువారం మీ సమీప సచివాలయాలలో ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న 508 సచివాలయ కేంద్రాలలో ప్రతి గురువారం , మూడు నెలలపాటు ఈ వ్యాధి నిరోధక శాఖలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి సచివాలయానికి వంద మంది చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించడం జరుగుతుందని, జిల్లాకు సంబంధించి 50 వేల మందికి ఈ టీబి నియంత్రణ టీకాను ఇవ్వటానికి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిం దన్నారు. ముందుగా ప్రతి ఒక్కరి నుండి అనుమతి తీసుకొని వారి అనుమతి తోటి మాత్రమే ఈ టీకా ను ఇస్తామన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు ఇతర అనుబంధ శాఖల సమన్వ యంతో నిర్వహిస్తామన్నారు. .కావున ప్రజలందరూ అర్హులైన వారు తమ సమీప సచివాలయ కేంద్రాలకు వచ్చి ఈ టీబి నియంత్రణ టీకా కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రత్యేక సమన్వయ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం ,జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ ఏ. వెంకట్రావు ,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ .సీతాకుమారి ,ఇతర జిల్లా ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్వో విజయలక్ష్మి

విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి

ప్రజాశక్తి - తెనాలి : డెంగ్యూ వ్యాధిపై విస్తతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ కె విజయలక్ష్మి ఆదేశించారని, ఈనెల16న ప్రపంచ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గుంటూరు డిఎంహెచ్ఓ కార్యాల యంలో బుధవారం మలేరియా విభాగంతో సమీక్ష నిర్వహించారని అసిస్టెంట్ మలేరియా అధికారి సిహెచ్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. జిల్లా మలేరియా అధికారి టి మురళీకష్ణ సుబ్బరాయణం తో పాటు తెనాలి మలేరియా సబ్ యూనిట్ బందం పాల్గొన్నట్లు తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ సోకటానికి గల కారణాలు, నియంత్రణ చర్యలపై విస్తత ప్రచారం చేయాలని డిఎంహెచ్వో ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ రాజు నాయక్, సబ్ యూనిట్ అధికారులు వి పున్నారెడ్డి, ఎస్ ఉమాకాంత్, సిబ్బంది ఎ బాలచంద్రమౌళి, శ్రీమన్నారాయణ, చంద్రశేఖర్, సాంబయ్య, శ్రీనివాసరావు, శివ గణేష్, వెంకటప్పయ్య, సుధీర్ పాల్గొన్నారు

బిజెపికి దేశ వ్యాప్తంగా ప్రతికూల పవనాలు

• వాసుదేవారెడ్డి సంస్మరణ సభలో వక్తలు

మాట్లాడుతున్న ఈమని అప్పారావు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

బిజెపికి దేశవ్యాప్తంగా ప్రతికూల పవనాలు వీస్తున్నా యని ఈ ఎన్నికల్లో అర్థమవుతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు పేర్కొన్నారు. మండలం లోని కాజా గ్రామంలో మంగళగవారం రాత్రి సిపిఎం నాయకులు సింహాద్రి వాసుదేవా రెడ్డి వర్ధంతి సభను సిపిఎం నాయకులు అప్పికట్ల ప్రకాశరావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత వాసు దేవా రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈమని అప్పారావు మాట్లాడుతు నేడు కేంద్రం లోని బిజెపి ఈడి నీ అడ్డం పెట్టుకొని వారికి వ్యతిరేకంగా ఉన్నటువంటి వారందరినీ అరెస్ట్ లు చేయడం జరుగుతుందన్నారు. బిజెపి నీ ఎవరు వ్యతిరేకిస్తుంటే వారిని , ముఖ్య మంత్రులు ను సైతం అరెస్ట్ చేసి జైళ్ల లో పెడుతున్నారనీ ప్రజాస్వామ్యంలో ఇది తగునా అని ప్రశ్నించారు. రాష్ట్రం లోని టిడిపి, వైసిపి లు ప్రత్యక్షం గా, పరోక్షం గా బిజెపి కి వంత పాడుతున్నాయనీ.. ప్రమాదకరమైన బీజేపీనీ గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల బాండ్ల కొనుగోలు కుంభ కోణం భారత దేశంలో అతి పెద్దదనీ, మరి అతి ఎక్కువ బాండ్ల కలిగిన బిజెపి నేతలను ఎందుకు జైళ్లలో పెట్టడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని నాశనం చేసింది మొట్ట మొదటిది బిజెపి, అటువంటి పార్టీకి రాష్ట్ర పార్టీలు మద్దతు ఎందుకు అని ప్రశ్నించారు. మత ఘర్షణలకు పాల్పడుతున్న బిజెపి సిఎఎ నీ రుద్దాలనీ చూస్తుందన్నారు. దేశం నష్ట పోతుంటే ప్రాంతీయ పార్టీల కు పట్టక పోవడం సిగ్గు చేటన్నారు. విశాఖ ఉక్కు ను అదానీకి అప్పనంగా అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయనీ దానిపై మాట్లాడనీ పార్టీ లు ప్రజలను మభ్యపెడు తున్నాయన్నారు. కేరళ, తమిళనాడు, ఢిల్లీ పలు రాష్ట్రాల సిఎం లు ధైర్యంగా ఎదోర్కొంటుంటే రాష్ట్ర ప్రధాన పార్టీలు మాత్రం బిజెపికి దాసోహం కావడం సిగ్గు చేటన్నారు. గ్రామంలో పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి. కోటేశ్వరి, ఎస్. కోటి రెడ్డి, తమ్మా ప్రసాద రెడ్డి పాల్గొన్నారు.

మనసును శక్తివంతంగా మార్చుకోవాలి

మాట్లాడుతున్న లక్ష్మణరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు : సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులను అవగాహన చేసుకుని, ఆకళింపు చేసుకుంటూ మనసును శక్తివంతంగా మార్చుకోవడం ద్వారానే మానవుడు మహామనిషిగా రూపొందు తాడని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక రామన్నపేట జనచైతన్య వేదిక హాల్లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 'మనసును శక్తివంతంగా మార్చుకోవడం ఎలా' అనే అంశంపై రెండు రోజుల ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని లక్ష్మణ రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ముగ్గురు నిరక్షరాస్యులు, పేదలు, నిరుద్యోగులలో ఒకరు భారతీయులుగా ఉండడం బాధాకరమన్నారు. 10శాతం ధనవంతుల చేతుల్లో 50శాతం సంపద కేంద్రీకతమై ఉందన్నారు. అట్టడుగున ఉన్న 50 శాతం ప్రజల చేతుల్లో 10 శాతం సంపద కూడా ఉండట్లేదాన్నరు. ఆర్థిక అసమానతలను తగ్గించడం ద్వారానే మానసిక ప్రశాంతత సమాజంలో లభిస్తుందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ యోగా గురువు వెంకటేష్ గురూజీ ప్రసంగిస్తూ మనసును ఏకాగ్రతగా ఉంచుకోగలిగితే విజయాలను, లక్ష్యాలను, గమ్యాలను సాధించుకోగలుగుతామని సోదాహరణంగా వివరించారు.కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, ప్రెసిడెంట్ పి.విమల కుమారి, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, స్టెప్ అధ్యక్షులు కష్ణయ్య, సెంటర్ ఫర్ సోషల్ సైకా లజీ ఫౌండర్ ప్రొఫెసర్ నూతలపాటి అరవింద్ ప్రసంగించారు

మాట్లాడుతున్న వీరపనేని శివరాం ప్రసాద్

ఎన్నికల్లో కూటమిదే విజయం : టిడిపి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : సార్వత్రిక ఎన్నికలలో టిడిపి విజయాన్ని కాంక్షించి తమకు చేదోడు వాదోడుగా ఉండి సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు కతజ్ఞలు తెలియజేస్తున్నామని టిడిపి మండల అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని గరికపర్రు కళ్యాణ మండపంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి పామర్రు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్ రాజా, మండలంలోని ప్రముఖ టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగాయని, విజయం టిడిపిదేనని ఆయన తెలిపారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం పాటుపడతామని తెలిపారు.

పిట్టలంకలో వందేళ్ల ఉత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని పిట్టలంకలో నిత్య సహాయ మాత దేవాలయం (ఆర్.సి.ఎం చర్చి,) వందేళ్ళ ఉత్సవ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. విజయవాడ పీఠాధిపతి బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించడం ద్వారా శాంతియుత సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తోటి మానవుల ఎడల దయ, ప్రేమ, కరుణ కలిగి ఉండాలన్నారు. తొలుత పాత దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మరియమాత స్వరూపాన్ని బిషప్ రాజారావు ఆవిష్కరించారు. అనంతరం పరలోక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా కొంతమంది చిన్నారులకు ఆయన జ్ఞాన స్నానాన్ని అందించారు. అనంతరం అర్సిఎం విశ్వాసులకు దివ్య సత్ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. తొలుత వాటర్ ట్యాంక్ నుంచి అర్ఏఎం చర్చి వరకూ రోడ్డుపై చీరలు పరచి పూలు జల్లుతూ బిషప్ రాజారావుకి విశ్వాసులు ఘన స్వాగతం పలికారు. కోడూరు విచారణ గురువు చౌటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, నాగాయలంక, లక్ష్మీపురం ఎదురుమొండి, కూచిపూడి, మచిలీపట్నం, విజయవాడ, హైదరాబాద్ తో పాటు పలు ప్రాంతాల నుంచి పలువురు విచారణ గురువులు, ఉపదేసిలు, సంఘ పెద్దలు, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, మోపిదేవి మండలాల నుంచి పెద్ద ఎత్తున విశ్వాసులు పాల్గొన్నారు.

ఆర్‌టిసికి ఎయిర్ కూలర్ బహూకరణ

ప్రజాశక్తి-గుంటూరు : బ్లాసమ్స్ చిల్డ్రన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ యం.ఎన్.సుధీర్‌కుమార్‌రెడ్డి సౌజన్యంతో పల్నాడు బస్టాండ్‌లోని విజయవాడ నాన్‌స్టాప్ పాయింట్‌లో ఎయిర్ కూలర్ బహుకరించారు. ఈ కూలర్‌ను హాస్పిటల్ మేనేజర్లు కె.సురేష్, బి.మల్లిఖార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసి గుంటూరు-2 డిపో మేనేజర్ షేక్.అబ్దుల్ సలాం, ఎన్‌టిఆర్ బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కె.సత్యనారాయణ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ సలాం బ్లాసమ్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ యం.ఎన్. సుధీర్ కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సౌకర్యా న్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో మిగిలిన సీట్లకు ఈ నెల 16, 17 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కష్ణా, ఎన్‌టీఆర్ జిల్లాల సమన్వయ అధికారి బి.సుమిత్రా దేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని డా. బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా ఇప్పటికే మొదటి జాబితాలో విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరిగిందని.. మెరిట్ జాబితా ప్రకారం మిగిలిన సీట్లను కేటాయించనున్నామన్నారు. ఇందుకు బాలురుకు ఈ నెల 16న కష్ణారావుపాలెంలోని డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల (బాలురు)లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా బాలికలకు ఈ నెల 17న కుంటముక్కలలోని డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికలు)లో కౌన్సెలింగ్ నిర్వహించి సీట్లు కేటాయించనున్నట్లు వివరించారు. ఉమ్మడి కష్ణా జిల్లా ప్రాతిపదికన కౌన్సెలింగ్‌కు మెరిట్ జాబితాలోని విద్యార్థులకు మొబైల్ ద్వారా మెసేజ్ చేయడంతోపాటు ఫోన్ చేసి సమాచారం అందించినట్లు తెలిపారు. 10 గంటలకు ప్రారంభమయ్యే కౌన్సెలింగ్‌కు విద్యార్థులు 9 గంటలకల్లా చేరుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు బాలికలు 9704550059కు బాలురు 9704550060కు ఫోన్ చేయొచ్చని తెలిపారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-తిరువూరు: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తిరువూరు సుంద రయ్య కాలనీలో నిర్వహిస్తున్న సమ్మర్ ఉచిత శిక్షణ తరగతుల్లో విజయవంతంగా కొనసాగుతున్నాయి. దానిలో భాగంగా బుధవారం చదరంగం, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు, సజనాత్మక ధోరణి కలిగించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని జెవివి ప్రతినిధులు రాంప్రదీప్, హరికష్ణ పేర్కొన్నారు. ఈశిక్షణ తరగతుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యం పెంపొందించడం, గ్రామర్, స్పోకె న్ ఇంగ్లీష్ నేర్పించడం, తేలికగా లెక్కలు చేయడం వంటి పాఠ్యాంశాలు నేర్చుకోవడంలో విద్యార్థులకు తర్ఫీదిస్తా మని తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-వన్‌టౌన్: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సిఐ గణేష్ తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిపి పిహెచ్‌డి రామకృష్ణ ఆదేశాలతో వెస్ట్ డిసిపి హరికష్ణ, వెస్ట్ ఏసీపీ మురళి కష్ణ ఆధ్వర్యంలో బుధవారం పాతబస్తీ పంజా సెంటర్‌లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ గణేష్ మాట్లాడుతూ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికలు ప్రశాంతగా జరిగాయన్నారు. అయితే పాతబస్తీ పంజా సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాలు సమస్యాత్మక ఏరియాలుగా పరిగణించడం జరిగిందన్నారు. సెన్సిటివ్ ఏరియాస్‌లో ప్రజలకు భరోసా కల్పించడం కోసం నాగాలాండ్ ఫోర్స్, టూ టౌన్ పోలీసులతో ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల ముగిసిన అనంతరం జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ జరుగుతుందని, అప్పటి వరకు ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా అభ్యర్థుల మీద పందాలు కట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రజలు కౌంటింగ్ తర్వాత కౌంటింగ్ ముందు పోలీస్ వారికి సహకరించాలన్నారు. విజయవాడ కమిషనరేట్ పరిధిలో 144వ సెక్షన్ అమలులో ఉందన్నారు. కావున రోడ్లపై నలుగురికి మించి ఎక్కువగా గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు. అలాగే సీపీ ఆదేశాలతో టూ టౌన్ స్టేషన్ పరిధిలో మూడు పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పంజా సెంటర్, వించిపేట గాంధీ బొమ్మ సెంటర్, వైస్సార్ కాలనీ ఈ మూడు ఏరియాలలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఎలక్షన్ రోజు పోలింగ్ ముగిశాక 208వ బూత్ మహమ్మద్ అలీపురం దగ్గర ఇరు పార్టీల కార్యకర్తలు గొడవ పడడం జరిగిందని, ఇరువురు పార్టీలు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసుకోవడం జరిగిందన్నారు. కోర్టుకి కంప్లైంట్ పెట్టండి జరిగిందని, మేజిస్ట్రేట్ ఆదేశాలు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామన సిఐ గణేష్ ఈ సందర్భంగా తెలిపారు.

24, 25 తేదీల్లో కళాక్షేత్రంలో చాగంటి ప్రవచనాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 24, 25వ తేదీలలో సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవచనం ఏర్పాటు చేస్తున్నట్లు దుర్గగుడి కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధికారులతో బుధవారం ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్. రామారావు సమావేశమై నిర్వహించారు. ఈ సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లు, భక్తులకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయడం వంటి వాటి గురించి చర్చించారు. అనంతరం ఈవో కె.ఎస్.రామారావు మాట్లాడుతూ ఈ నెల 24, 25 తేదీలలో సాయంత్రం 6 నుండి 8 గంటల మధ్య ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావుచే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల వైభవం గురించి అద్వితీయ ప్రవచనం దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్వర్ణ తాపడం పథకానికి విరాళం

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి డోనార్ సెల్ నందు యనమలకుదురు, పైపుల రోడ్, విజయవాడకు చెందిన ఆవుల మధుసూధన రెడ్డి, జయలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు రూ.1,11,116ల చెక్కును శ్రీ అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల నిమిత్తం బుధవారం ఆలయ అధికారులను కలిసి విరాళం చెక్కు అందజేశారు, ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు.

2024 ప్రవేశాలకు ఇగ్నో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో జులై 2024 నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి ఆన్‌లైన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, డిగ్రీ ఆనర్స్, పీ.జీ. డిప్లమా, డిప్లమా మరియు సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం సీనియర్ రీజనల్ డైరెక్టర్ డా. డి.ఆర్. శర్మ బుధవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి జూన్ 30వ తేదీ ఆఖరు తేదీ అని తెలిపారు. పిజి రెండవ సంవత్సరం, డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం మరియు సెమిస్టర్ విధానంలో చదివే విద్యార్థులు రీ-రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్‌లైన్ ద్వారా జూన్ 30వ తేదీ వరకు చెల్లించవచ్చని, అలాగే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు బి.ఏ మరియు బి.కాం డిగ్రీ కోర్సులకు ఫీజు మినహాయింపుతో ఆన్‌లైన్ ద్వారా కొత్త అడ్మిషన్ మరియు రీ-రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు ఇగ్నో వెబ్ సైట్‌ని గాని లేదా కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే...

ప్రజాశక్తి-భవానీపురం: పశ్చిమ నియోజకవర్గంలోని కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె.వి లలితా నగర్ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఈ నెల 16వ తేదీ గురువారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు భవానీపురం పరిధిలోని లలితానగర్, నూరి మసీద్ రోడ్డు, రైతు బజారు రోడ్డు, రేపాకు వారి వీధి, టెలిఫోన్స్ కాలనీ, పోలీస్ కాలనీ, నేతాజీ స్కూల్ రోడ్డు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్, విజయవాడ టౌన్ బి. వి. సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాలినడకన దుర్గగుడికి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ప్రజలందరికి మంచి జరిగే విధంగా సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల విజయం సాధించి తిరిగి ముఖ్యమంత్రి కావాలని, మైలవరంలో సర్నాల తిరుపతిరావు ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆకాంక్షిస్తూ కొండపల్లి ఇందిరానగర్ నుండి విజయవాడ కనకదుర్గమ్మ గుడికి వైఎస్ఆర్ సిపి నాయకులు ఆవులూరి వెంకట రామిరెడ్డి, తుమాటి దుర్గాచారి మరియు సందీప్ పాదయాత్ర నిర్వహించారు. కొండపల్లి నుండి కాలినడకన విజయవాడ కనకదుర్గమ్మ గుడికి చేరుకొని అక్కడ తలనీలాలు సమర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.



'ప్రతిభ' విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మంగళవారం విడుదల చేసిన ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో, ఇబ్రహీంపట్నం ప్రతిభ ఇనిస్టిట్యూట్ లో శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని డైరెక్టర్ వంకా హరిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. తమ విద్యార్థి కె. పవన్ ముఖేష్ రాష్ట్రస్థాయిలో 287వ ర్యాంక్‌ను, బి.మాధవ్ 393వ ర్యాంకు సాధించి విజయకేతనం ఎగురవేశారన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ, ఐఐటి చదువు తన లక్ష్యమని, ఆ దిశగా కషి చేస్తానని పేర్కొన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కరస్పాండెంట్ కవిత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కెబిఎన్ విద్యార్థి ప్రతిభ

భరత్ కుమార్‌ను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇటీవల చైనాలో జరిగిన ఏషియన్ యూనివర్శిటీ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించిన కేబీఎన్ కళాశాల విద్యార్థి భరత్‌కుమార్ ప్రతిభ దేశానికే గర్వకారణమని కెబిఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు చెప్పారు. బంగారు పతకం సాధించిన భరత్ కుమార్‌కు బుధవారం కళాశాల కమిటీ కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి పి. భరత్‌కుమార్ ఇటీవల చైనాలోని హంకాంగ్‌లో ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని స్క్వాడ్, బెంజ్‌ప్రెస్, డెడ్‌లిఫ్ట్‌లలో మూడు బంగారు పతకాలను కైవసం చేసుకోవటం తమ కళాశాలకు గర్వకారణమన్నారు. అంతేకాకుండా తప కేటగిరిలో మొదటి స్థానంలో నిలిచినందున మరొక బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ భరత్‌కుమార్ 2022లోనూ టర్కీలో జరిగిన పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని బ్రాంజ్ మెడల్‌ను సాధించారని వివరించారు. భరత్‌కుమార్ ప్రతిభను గుర్తించి తమ కళాశాల యజమాన్యం 2022లో, ప్రస్తుతం చైనాలో జరిగిన పోటీలకు సంబంధించి లక్షలాది రూపాయాల ఆర్థిక సాయాన్ని అందించి అండగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్‌ను అతనిని తీర్చిదిద్దిన కళాశాల క్రీడా విభాగాధిపతి డి. హేమచంద్రరావులను అభినందించారు. బంగారు పతకాల విజేత భరత్‌కుమార్ మాట్లాడుతూ పవర్‌లిఫ్టర్‌గా తన ప్రతిభను పరిశీలించి కళాశాల యాజమాన్యం అన్ని విధాలుగా అండగా ఉండటం వలనే పలు విజయాలను అందుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా చైనాలో జరిగిన పోటీలకు, గతంలో టర్కీలో జరిగిన పోటీలకు కళాశాల చాలా ప్రోత్సాహించిందని వివరించారు. అందరికీ కతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను సాధించేందుకు పాటుపడతానన్నారు. ఈ సమావేశంలో కమిటీ ప్రముఖులు చెవిటి శ్రీనివాసులు, గ్రంధి పవన్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, కే రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.